సీపీఐ(ఎం) మేడ్చల్ జిల్లా కార్యదర్శిగా సత్యం

నవతెలంగాణ- సిటీబ్యూరో

సీపీఐ(ఎం) మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా కార్యదర్శిగా పి. సత్యం ఎన్నికయ్యారు. రెండు రోజులుగా జరుగుతున్న మేడ్చల్- మల్కాజిగిరి మహాసభల్లో భాగంగా ఆదివారం 20మందితో జిల్లా నూతన కమిటీని ఎనుకున్నారు. కార్యదర్శివర్గ సభ్యులుగా సీహెచ్ కృష్ణారావు, కె.రవి, ఎ.అశోక్, సీహెచ్ యాదయ్య, వినోద, జె.చంద్రశేఖర్, జిల్లా కమిటీ సభ్యులుగా ఎంపీ నరేష్, ఎన్.శ్రీనివాస్, ఐ.రాజశేఖర్, కె.లక్ష్మణ్, ఏ.శ్రీనివాస్, ఆర్.సంతోష్, సృజన, సబితా, పి.వెంకట్, జి.శ్రీనివాస్, వెంకట్రామయ్య, ఆర్.వరప్రసాద్, ఎం.శంకర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మహాసభలను రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ మహాసభల్లో సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు ఎస్.వీరయ్య, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డీజీ నర్సింహారావు, జి. రాములు రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్. సుధా భాస్కర్, ప్రతినిధులు పాల్గొన్నారు.

కేవీపీఎస్ పోరాటాలకు సీఐటీయూ సంఘీభావం

- లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కుల వివక్షకు వ్యతిరేకంగా సామాజిక పోరాటాలు చేస్తున్న కేవీపీఎస్‌కు సీఐటీయూ పూర్తి మద్దతు ప్రకటించింది. సీఐటీయూ తరపున లక్ష రూపాయల సంఘీభావ నిధిని అందజేసింది. సోమవారం హైదరాబాద్‌లో అందుకు సంబంధించిన చెక్కును కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్‌బాబుకు సీఐటీయూ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చుక్క రాములు, ఎం.సాయిబాబు, ఉపాధ్యక్షులు ఎస్.వీరయ్య అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ ఆఫీస్ బేరర్లు పి.రాజారావు, పాలడుగు భాస్కర్, భూపాల్, జె.వెంకటేశ్, పి.జయలక్ష్మి, ఎస్.రమ, జె.మల్లిఖార్జున్, బి.మధు, వంగూరు రాములు, ఆర్.కోటంరాజు, కళ్యాణం వెంకటేశ్వరరావు, తుమ్మల వీరారెడ్డి, ఎ.ముత్యంరావు, కె.యాదానాయక్, ఎం.వెంకటేశ్, బి.మల్లేశ్, ఎం.పద్మశ్రీ, మంద నర్సింహారావు, జె.చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చుక్కరాములు, ఎం.సాయిబాబు మాట్లాడుతూ..కుల దురంహకార హత్యలకు, కులవివక్షకు వ్యతిరేకంగా కేవీపీఎస్‌తో కలిసి అనేక పోరాటాలు చేశామన్నారు. కార్మికవర్గం తరపున సీఐటీయూ తన పాత్రను ఎల్లవేళలా పోషించేందుకు సిద్ధంగా ఉందన్నారు. సామాజిక సమస్యలపై సీఐటీయూగా రాబోయే రోజుల్లో ప్రత్యేక క్యాంపెయిన్ చేపడుతామన్నారు.

ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్
(గతంలో ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్)
IDFC FIRST Bank
CIN : L65110TN2014PLC097792
రిజిస్టర్డు ఆఫీసు: కెఆర్‌ఎం టవర్స్, నెం అంతస్తు, హార్రింగ్టన్ రోడ్, చెట్పట్, చెన్నై-600031.
టెలిఫోన్ : +91 44 4564 4000 | FAX: +91 44 4564 4022.

అనుబంధం 4 (రూల్ 8(1))
స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

ఎవరైతే, క్రింది సంతకందారు ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్) యొక్క అధీకృత అధికారి ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో పాటు చదవదగిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొన్న మొత్తాలను చెల్లించాలని కోరుతూ రుణగ్రహీత, సహరుణగ్రహీతలు మరియు హామీదారులైన **1.పుచ్చా పార్థసారథి వీనా, 2. వీస్ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ ప్రయివేట్ లిమిటెడ్ 3. పార్థసారథి పుచ్చాలకు నోటీసులో పేర్కొన్న తేది 31-05-2021 నాటికి బకాయి మొత్తం రూ.1,40,48,230.79/- (రూపాయలు ఒక కోటి నలభై లక్షల నలభై ఎనిమిది వేల రెండు వందల ముప్పై మరియు దెబ్బై తొమ్మిది పైసలు మాత్రమే)** చెల్లించాలని కోరుతూ **తేది:01-06-2021**న డిమాండ్ నోటీసు పంపించడం జరిగింది.

రుణగ్రహీతలు బకాయిలను తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, ప్రత్యేకించి రుణగ్రహీతకు నోటీసు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా దిగువ పేర్కొన్న సంతకందారు దిగువ పేర్కొన్న ఆస్తిని పైన పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ 4 మరియు దీనితో పాటు చదవదగిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్)రూల్స్,2002 రూల్ 8 ప్రకారం **లాంఛనప్రాయంగా 03, డిసెంబర్, 2021 తేదీన స్వాధీనం** చేసుకున్నారు.

ఇందుమూలంగా రుణగ్రహీతకు ప్రత్యేకించి మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమేమనగా దిగువ పేర్కొన్న ఆస్తితో ఎలాంటా లావాదేవీలు నిర్వహించవద్దు. సదరు ఆస్తి **ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (ఇంతకుముందు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్)** ద్వారా ఛార్జ్ చేయబడింది. రుణగ్రహీతలు బకాయి ఉన్న మొత్తం **రూ.1,40,48,230.79/- (రూపాయలు ఒక కోటి నలభై లక్షల నలభై ఎనిమిది వేల రెండు వందల ముప్పై మరియు దెబ్బై తొమ్మిది పైసలు మాత్రమే)**తో పాటు వడ్డీని చెల్లించాల్సి ఉంటుంది.

రుణగ్రహీతకు తెలియజేయునది ఏమనగా పైన పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8) ప్రకారం తనఖాపెట్టిన ఆస్తులను విడిపించుకునేందుకు లభ్యమయ్యే కాలపరిమితి, తదితర వివరాలను పొందవచ్చును.

స్థిరాస్తులకు సంబంధించిన వివరాలు:

ఇంటి నెం.5-45/ఎ/1, ఫ్లాట్ నెం.1, విస్తీర్ణం 333.33 చదరపు గజాలు, ఎఫ్ఆర్ 278.66 చదరపు మీటర్లు, ఫ్లింత్ ఏరియా 1305 చదరపు అడుగులు, గ్రౌండ్ 1200.0చదరపు అడుగులు, మొదటి అంతస్తు 638.32 చదరపు అడుగులు, రెండో అంతస్తు, పార్టి ఫ్లింత్ ఏరియా 3187.32 చదరపు అడుగులు (ఆర్‌సిసిసి) సర్వ నెంబర్లు 148పార్ట్, 176 & 179పార్ట్ "గంగస్థాన్" ధూలపల్లి గ్రామం మరియు గ్రామ పంచాయతీ, దుండిగల్-గండిమైసమ్మ మండలం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, తెలంగాణ రాష్ట్రం మరియు **హద్దులు: తూర్పు: 60వెడల్పు రోడ్డు, పడమర: పొరుగువారి స్థలం, ఉత్తరం: 40వెడల్పు రోడ్డు, దక్షిణం: నగేశ్ రెడ్డి స్థలం**

సం/-
తేది: 03-12-2021 అధీకృత అధికారి
ప్రదేశం: తెలంగాణ ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్
లోన్ అకౌంట్ నెంబర్ : 10020657989 (గతంలో ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ మరియు
& 10038226045 ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్)

ముగిసిన సీపీఐ(ఎం) ఆసిఫాబాద్ జిల్లా రెండో మహాసభలు

- ఆసిఫాబాద్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక
- కార్యదర్శిగా కూశన రాజన్న

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లా కేంద్రంలోని రోజ్ గార్డెన్‌లో రెండు రోజుల పాటు నిర్వహించిన జిల్లా మహాసభలు ఆదివారం విజయవంతంగా ముగిశాయి. జిల్లా అభివృద్ధికి పార్టీ చేపట్టాల్సిన అంశాలను రాష్ట్ర స్థాయి నాయకులు, జిల్లా నాయకులకు కార్యకర్తలకు వివరించడంతో పాటు భవిష్యత్ కార్యాచరణ ప్రకటించారు. దీనిలో భాగంగా పలు తీర్మానాలు చేశారు. ఆదివారం మహాసభల రెండో రోజు 14మంది సభ్యులతో నూతన జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం మహాసభల రెండో రోజు 14 మంది సభ్యులతో కూడిన నూతన కమిటీని ప్రకటించారు. జిల్లా కార్యదర్శిగా కూశన రాజన్న తిరిగి రెండోసారి ఎన్నికయ్యారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుగా కోట శ్రీనివాస్, దుర్గం దినకర్, జిల్లా కమిటీ సభ్యులుగా అల్లూరి లోకేష్, ముంజం శ్రీనివాస్, ముంజం ఆనంద్ కుమార్, గొడిసెల కార్తిక్, చాపిలే సాయికృష్ణ, ఉమ, దుర్గం అనిత, జె.రాజేందర్, దిగిడే బక్కన్న, నెర్పల్లి అశోక్, దుర్గం రాజ్ కుమార్ ఎన్నికయ్యారు. ఈ మహాసభకు రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు మీడియం బాపురావు, రాష్ట్ర కమిటీ సభ్యులు సోమయ్య, బండారు రవికుమార్ పర్యవేక్షించారు.

గురుకుల పీఈటీలకు వెంటనే పోస్టింగులివ్వాలి

డీవైఎఫ్ఐ డిమాండ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని గురుకుల విద్యాసంస్థల్లో ప్రకటించిన పీఈటీ పోస్టులకు తుదిజాబితా సిద్ధంచేసి తాత్సారం చేయకుండా పోస్టింగ్‌లు ఇవ్వాలని భారత ప్రజాంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఐ) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. పీఈటీ అభ్యర్థులు సోమవారం హైదరాబాద్‌లోని విద్యాశాఖ మంత్రి కార్యాలయాన్ని ముట్టడించారు. వారికి మద్దతు డీవైఎఫ్ఐ నాయకులు ఆందోళనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆ సంఘం జాతీయ కార్యదర్శివర్గ సభ్యులు ఎ విజయ్‌కుమార్, రాష్ట్ర అధ్యక్షుడు కోట రమేష్ మాట్లాడుతూ గురుకులాల్లో టీచర్ల పోస్టుల భర్తీ కోసం 2017లో టీఎస్‌పీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేసిందన్నారు. సెప్టెంబర్‌లో పరీక్ష రాస్తే 2018, మార్చిలో ఫలితాలను విడుదల చేసిందని గుర్తు చేశారు. మేలో 1:2 నిష్పత్తి ప్రకారం టీఎస్‌పీఎస్సీ ఎంపిక జాబితా ప్రకటించిందని అన్నారు. కొందరు అభ్యర్థులు కోర్టును ఆశ్రయించారని చెప్పారు. పీఈటీ పోస్టులను భర్తీ చేయాలంటూ ఈ ఏడాది మార్చిలో కోర్టు తీర్పు ఇచ్చిందన్నారు. అయినా టీఎస్‌పీఎస్సీ తుది జాబితా ప్రకటించడం లేదని విమర్శించారు. ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ ఖాళీలను వెంటనే భర్తీ చేసే ప్రభుత్వం, విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన ఈ పోస్టులను ఎందుకు భర్తీ చేయడం లేదని ప్రశ్నించారు. ఉద్యోగ నియామక ప్రక్రియ ఆలస్యం కావడంతో ఇప్పటికే నలుగురు అభ్యర్థులు ఆత్మహత్య చేసుకున్నారని అన్నారు. వెంటనే తుదిజాబితా ప్రకటించిన నియామకాలు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం విజయ్‌కుమార్, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య, నాయకులు గుజ్జ కృష్ణ, సైదులు, భార్గవి తదితరులు మంత్రి సబితా ఇంద్రారెడ్డిని కలిసి చర్చించారు. ఇందుకు సంబంధించిన దస్త్రాన్ని తెప్పించి నియామక ప్రక్రియ వేగవంతం చేయాలని ఆ శాఖ కార్యదర్శిని ఆదేశించారని వివరించారు.

సీపీఐ(ఎం) పెద్దపల్లి జిల్లా కమిటీ ఎన్నిక

- కార్యదర్శిగా వై.యాకయ్య

నవతెలంగాణ - గోదావరిఖని

సీపీఐ(ఎం) పెద్దపల్లి జిల్లా నూతన కమిటీ ఎన్నికయింది. పార్టీ జిల్లా 2వ మహాసభ సిరి ఫంక్షన్ హాల్‌లో గోదావరిఖని ఈస్ట్ ఏరియా కమిటీ నిర్వహణలో రెండ్రోజుల పాటు జరిగింది. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా కార్యదర్శిగా రెండోసారి వై.యాకయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదేవిధంగా జిల్లా కార్యదర్శివర్గ సభ్యులుగా ఎరవెల్లి ముత్యంరావు, వేల్పుల కుమారస్వామి, ఎం.రామాచారి, ఎ.మహేశ్వరి, జిల్లా కమిటీ సభ్యులుగా జి.జ్యోతి, బి.గణేష్, బి.సంతోష్, డి.కొమురయ్య, ఎం.శ్రీనివాస్, నాంపాని శంకర్, ఎం.సారయ్య, సీపెల్లి రవీందర్, ఏల్పుల లావణ్య, కె.అశోక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

పరిశ్రమల ఏర్పాటుకు రెండు వేల ఎకరాలు

- మంత్రి కేటీఆర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు రెండు వేల ఎకరాల స్థలం అందుబాటులో ఉందని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి కె.తారకరామారావు తెలిపారు. సోమవారం హైదరాబాద్‌లో నిర్వహించిన జర్మనీ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లో ఆయన మాట్లాడారు.పరిశ్రమల ఏర్పాటుకు జర్మనీ రూపొందించిన విధివిధానాలు బాగున్నాయని ప్రశంసించారు.అక్కడి ప్రభుత్వంతో,పారిశ్రామికవేత్తలతో కలిసి పని చేసేందుకు సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు.రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం తీసుకున్న సానుకూల నిర్ణయాలను మంత్రి వివరించారు. ఈ సందర్భంగా జర్మనీకి చందిన లైట్‌ఆటో జీఎంబీహెచ్ కంపెనీ రాష్ట్రంలో రూ.1,500 కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు మంత్రి కేటీఆర్ సమక్షంలో ఒప్పందం కుదుర్చుకుంది.

మతరాజ్యంగా మారుస్తున్న బీజేపీ

- అంబేద్కర్ వర్ధంతిసభలో జి రాములు, ప్రొఫెసర్ అన్సారీ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మత ప్రమేయం లేని భారత లౌకిక దేశాన్ని, బీజేపీ మతరాజ్యంగా మారుస్తున్నదని తెలంగాణ ప్రజాసంస్కృతిక కేంద్రం రాష్ట్ర కన్వీనర్ జి రాములు,ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ ఎం.డీ.అన్సారీ విమర్శించారు.సోమవారం హైదరాబాద్‌లో సుందరయ్య విజ్ఞాన కేంద్రం వద్ద కేవీపీఎస్ ఆధ్వర్యంలో డా బి ఆర్ అంబేద్కర్ 65వ వర్ధంతి సభను నిర్వహించా రు.తొలుత అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళలర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ అంబేద్కర్ అనేక అవమానాలు వివక్షత అనుభవించారని చెప్పారు. దేశానికి స్వాతంత్ర్యం తర్వాత దిశానిర్దేశం చేశారని వివరించారు. బీజేపీ అధికారం చేపట్టినప్పటి నుంచి దళితులపై దాడులు పెరిగాయని చెప్పారు. చరిత్రను వక్రీకరిస్తున్న దుర్మార్గపు పోకడలు దేశానికి మరింత నష్టం చేస్తాయని చెప్పారు. సభకు కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు అధ్యక్షత వహించగా ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎం.డీ అబ్బాస్, డీ వై ఎఫ్ ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, రైతు సంఘం రాష్ట్ర నాయకులు మూడ్ శోభన్, కేవీపీఎస్ నాయకులు కొమ్ము విజయ్ కుమార్, జి రాములు, జి కృష్ణ పాల్గొన్నారు.

వరంగల్ ఆస్పత్రికి నెలాఖరు లోగా టెండర్లు పూర్తి : మంత్రి హరీశ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వరంగల్ మల్టీ స్పెషాలటీ ఆస్పత్రి నిర్మాణానికి సంబంధించిన టెండర్లను ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి హరీశ్ రావు అదికారులను ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ లో వైద్యారోగ్య, రోడ్లు, భవనాలశాఖ ఉన్నతాధికారులతో కొత్త మెడికల్ కాలేజీల నిర్మాణంపై ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి కాలేజీల డిజైన్లను పరిశీలించారు. నిర్మాణంలో నేషనల్ మెడికల్ కమిషన్ నిబంధనలు పాటించేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.మరోసారి సమీక్షించి, పూర్తి స్థాయి నమూనాలు, అంచనాలను రూపొందించాలని ఆదేశించారు. గ్రామీణులకు సంక్లిష్ట చికిత్సలను అందుబాటులోకి తెచ్చేందుకు మెడికల్ కాలేజీలు ఉపయోగపడతాయని తెలిపారు. గచ్చిబౌలి, సతన్‌నగర్, ఎల్బీనగర్, అల్వాల్‌లో ఒక్కో ఆస్పత్రిని 1000 పడకలతో అందుబాటులోకి తేనున్నామనీ, వీటికి త్వరలోనే సీఎం కేసీఆర్ శంకుస్థాపన చేస్తారని తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్, వైద్యారోగ్యశాఖ కార్యదర్శి రిజ్వీ పాల్గొన్నారు.కాగా

పటాన్ చెరు పారిశ్రామిక ప్రాంతంలో రూ.150 కోట్లతో 200 పడకల ఆస్పత్రిని నిర్మించనున్నట్టు మంత్రి హరీశ్ రావు తెలిపారు. ఈ మేరకు ఆయన సోమవారం హైదరాబాద్‌లో వైద్యారోగ్యశాఖ ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఆదుకుంటాం....

కరోనాతో మరణించిన జర్నలిస్టుల కుటుంబాలకు 15న చెక్కుల పంపిణీ : అల్లం నారాయణ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కరోనాతో మరణించిన జర్నలిస్టుల కుటుంబాలకు రూ.2 లక్షల చొప్పున ఆర్థిక సాయం చెక్కులను అందించేందుకు వీలుగా ఈ నెల 15న పంపిణీ చేయనున్నట్టు తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ తెలిపారు. మహమ్మారితో మృతి చెందిన 63 మంది పాత్రికేయుల కుటుంబాలకు సాయం అందించనున్నట్టు చెప్పారు. కొవిడ్ సమయంలో జర్నలిస్టులను ఆదుకునేందుకు నిధులు సమకూర్చిన తెలంగాణ ప్రభుత్వం, సీఎం కేసీఆర్‌కు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మార్చి నుంచి డిసెంబర్ 6వ తేదీ వరకు ఏడు నెలల కాలంలో వివిధ కారణాలతో మరణించిన జర్నలిస్టుల కుటుంబాలకు అదే రోజు రూ.లక్ష చొప్పున ఆర్థిక సాయం చెక్కులు ఇవ్వనున్నట్టు చెప్పారు. కరోనాతో రెండో విడతలో మరణించిన కుటుంబాల నుంచి ఇప్పటి వరకు 63 దరఖాస్తులు వచ్చాయనీ, ఈ మేరకు ఆయా కుటుంబాలకు చెక్కుల పంపిణీ చేస్తున్నట్టు పేర్కొన్నారు. అలాగే మార్చిలో ఆర్థిక సహాయం అందించిన వారిలో కరోనాతో మరణించిన ముగ్గురు జర్నలిస్టుల కుటుంబాలకు అదనంగా మరో రూ.3లక్షల చెక్కులను అందజేయనున్నట్టు చెప్పారు. అనారోగ్యం బారినపడి పని చేయలేని స్థితిలో ఉన్న నలుగురు జర్నలిస్టులకు రూ.50వేల చొప్పున చెక్కులు ఇవ్వనున్నట్టు ప్రకటించారు. మొత్తం 101 కుటుంబాలకు రూ.1.62కోట్లు పంపిణీ చేస్తున్నట్టు వివరించారు. ఆయా కుటుంబాలకు ఐదేండ్ల పాటు రూ.3 వేల చొప్పున పెన్షన్ ఇస్తామన్నారు. కరోనా వారియర్స్‌గా పని చేసిన వైద్యసిబ్బంది, పోలీసులు, పారిశుధ్య సిబ్బందితో పాటు జర్నలిస్టులు సైతం వార్తల సేకరణకు గడ్డు పరిస్థితుల్లో పని చేశారనీ, ఈ క్రమంలోనే వైరస్ బారినపడ్డారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ ప్రభుత్వం సహకారంతో మీడియా అకాడమీ తరపున కరోనా బారినపడ్డ జర్నలిస్టులను ఆదుకున్నదన్నారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు.

సెర్ప్‌లోనూ బదిలీలు, పదోన్నతులు చేపట్టాలి

- సెర్ప్ ఉద్యోగ సంఘాల జేఏసీ డిమాండ్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

సెర్ప్‌లో ఉద్యోగుల బదిలీలు చేపట్టాలని ఆ సంస్థ ఉద్యోగ సంఘాల జేఏసీ నేతలు కుంట గంగాధర్‌రెడ్డి, ఏపూరి నర్సయ్య, మహేందర్‌రెడ్డి, సుభాష్‌గౌడ్ సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ అంశంపై సోమవారం సెర్ప్ ప్రధాన కార్యాలయంలో అధికారులకు వినతిపత్రం అందజేసినట్టు తెలిపారు.సెర్ప్‌లో ఆరేండ్లు బదిలీలు జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రస్తుతం కౌన్సిలింగ్ నిర్వహించి సీనియారిటీ ఆధారంగా బదిలీలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. కొత్త జిల్లాల్లో స్థానికత ఆధారంగా పోస్టులను విభజించాలనీ, ఆ జిల్లాలో జన్మించిన ఉద్యోగుల లెక్క ప్రకారం పోస్టులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. అవసరమైతే సూపర్ న్యూమరీ పోస్టులను సృష్టించి చేసి సొంత జిల్లాలకు పంపాలని కోరారు. అలాగైతే గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న డ్వాక్రా మహిళలకు మెరుగైన సేవలు అందించే అవకాశం ఉంటుందనీ, మానవతా దృక్పథంతో చర్యలు తీసుకోవా లని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఒకే క్యాడర్లో ఆరేండ్లకు మించి ఉన్నవారికి ప్రత్యేకంగా ఆరు శాతం పదోన్నతి ఇంక్రిమెంట్ ఇవ్వాలని కోరారు.కారుణ్యనియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. పలు కారణా లతో సస్పెన్షన్‌కు గురై నెలల తరబడి పోస్టింగ్ కోసం ఎదురు చూస్తున్న సిబ్బందిని విధుల్లోకి తీసుకోవాలని విన్నవించారు.ఉద్యోగ సంఘాలతో సెర్ప్ ఉన్నతాధికారులు రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి సిబ్బంది వినతులను స్వీకరించి అందరికీ న్యాయం జరిగేలా చూడాలని కోరారు.

బియ్యం తీసుకుంటరా? లేదా?

- కేంద్రానికి మారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి సూటి ప్రశ్న

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బియ్యం ఇస్తే తీసుకోవడానికి కేంద్రం సిద్ధంగా ఉందా? అని రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ చైర్మెన్ మారెడ్డి శ్రీనివాస్ రెడ్డి సూటిగా ప్రశ్నించారు. సోమవారం హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ధాన్యం కొనుగోళ్లు పెరుగుతుంటే కేంద్రం గడువు కుదిస్తున్నదని ఆయన విమర్శించారు. ఇప్పటికే ఎఫ్ సీఐ గోదాముల ముందు 720 లారీలు నిలిచిపోయాయని చెప్పారు. గతేడాది కంటే ర్యాక్ మూమెంట్ 23 శాతం తగ్గించటం ద్వారా కేంద్రం సమస్యలు సృష్టిస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం ప్రకారం బియ్యం ఇవ్వలేదని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ పార్లమెంటులో చేసిన ప్రకటనను మారెడ్డి ఖండించారు. తనిఖీల పేరుతో మిల్లింగ్ నిలిపేసి, బియ్యం నిల్వకు గోదాములు ఇవ్వకుండా అడ్డుపడుతున్నారని విమర్శించారు.

PUBLIC NOTICE

The name of the Firm OMM INFRA, Plot no.651/1, HMT Hills, Kukatpally, medchal malkajgiri-500072, As been entered in the register of Firm as (No.3301 of 2016), At Rangareddy (East), We are decided to close Firm due to our personal reasons we don't have any issue between us and we are willing to close the Firm.

All Partners
1) PANDIRIPALLY SRINIVAS NAIDU
2) KONDRA SUDHA REDDY

వారికి ఒమిక్రాన్ లేదు...

జీనోమ్ సీక్వెన్సింగ్ లో వెల్లడి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

విదేశాల నుంచి వచ్చిన 13 మంది అనుమానితుల రిపోర్టులను రాష్ట్ర వైద్యారోగ్యశాఖ విడుదల చేసింది. రిస్క్ దేశాల నుంచి ఇప్పటి వరకు 1805 మంది రాగా వారిలో 13 మంది కరోనా పాజిటివ్ వచ్చిన సంగతి తెలిసిందే. వీరికి సోకిన వేరియంట్ ను తెలుసుకునేందుకు నమూనాల జన్యు క్రమాన్ని పరిశీలించారు. అయితే వీరెవరిలో ఒమిక్రాన్ లేదని వెల్లడి కావటంతో ఊపిరి పీల్చుకున్నారు. సోమవారం మరో 535 మంది విదేశాల నుంచి రాగా వారికి చేసిన కరోనా పరీక్షల్లో వారందరికీ నెగెటివ్ వచ్చింది.

195 మందికి కరోనా

రాష్ట్రంలో కొత్తగా 195 మందికి కరోనా సోకింది. ఒకరు మరణించారు. ఆదివారం సాయంత్రం 5.30 గంటల నుంచి సోమవారం సాయంత్రం 5.30 గంటల వరకు37,108 మందికి టెస్టులు చేయగా బయటపడినట్టు కోవిడ్ స్టేటస్ బులెటిన్ వెల్లడించింది. మరో 1,720 మంది రిపోర్టులు రావాల్సి ఉంది. రాష్ట్రంలో ప్రస్తుతం 3,810 యాక్టివ్ కేసులున్నాయి. జిల్లాల వారీగా చూస్తే జీహెచ్ఎంసీలో అత్యధికంగా 78 మందికి కరోనా సోకింది.

19 జిల్లాల్లో పెరిగిన కేసులు

రాష్ట్రవ్యాప్తంగా చేసిన టెస్టుల్లో ఆదివారంతో పోలిస్తే సోమవారం జీహెచ్ఎంసీతో సహా 19 జిల్లాల్లో కేసులు పెరిగాయి. భద్రాద్రి కొత్తగూడెం, జగిత్యాల, జనగామ, ఖమ్మం, మహబూబాబాద్, మంచిర్యాల, మేడ్చల్-మల్కాజ్ గిరి, నాగర్ కర్నూల్, నల్లగొండ, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, రంగారెడ్డి, సంగారెడ్డి, సిద్ధిపేట, సూర్యాపేట, వనపర్తి, వరంగల్ రూరల్, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో కేసులు పెరిగాయి.

ఆరు జిల్లాల్లో తగ్గిన కేసులు

ఆదిలాబాద్, కరీంనగర్, మెదక్, నిర్మల్ , నిజామాబాద్, హనుమకొండ జిల్లాల్లో తగ్గాయి. జయశంకర్ భూపాలపల్లి, జోగులాంబ గద్వాల, కామారెడ్డి, కొమురంభీం ఆసిఫాబాద్, మహబూబ్ నగర్, ములుగు, నారాయణపేట, వికారాబాద్ జిల్లాల్లో ఎలాంటి మార్పు లేదు.

పెరిగిన వ్యాక్సినేషన్

ఒమిక్రాన్ హెచ్చరికల నేపథ్యంలో వ్యాక్సిన్ వేసుకునేందుకు ప్రజలు ముందుకు వస్తున్నారు. సోమవారం 4,30,782 డోసుల వ్యాక్సిన్ పంపిణీ చేశారు. ఇందులో 2,36,383 మంది మొదటి డోసు తీసుకోగా, 1,94,399 మంది రెండో డోసు తీసుకున్నారు.

DRS DILIP ROADLINES LIMITED
CIN: L60231TG2009PLC064326
Regd. Off: 306, Kabra Complex, 61, MG Road Secunderabad 500 003
Phone: 040 27711504, 040 27711276
Email: info@drsindia.in, website: www.drsindia.in

ప్రకటన

ఇందుమూలంగా తెలియజేయ